

ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని తిప్పికొట్టాలి

రాజంపేట అర్బన్ : ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని తిప్పి కొట్టి, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు, ఖదిజ్ఞాసి యోధ వంశీ చౌడవరం అన్నారు. జై భారత్ జస్ట్ ఓట్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ఆదివారం రాజంపేట పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లిలోని హరిత హోటల్‌లో జై భారత్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వంశీ చౌడవరం మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఎన్నికలే అతి పెద్ద పండుగని అన్నారు. ఖదిజ్ఞాసి రమణ మాట్లాడుతూ స్వేచ్ఛా స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగినప్పుడే దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగానికి ప్రతిఫలమని స్పష్టం చేశారు. ఓటుకో, మద్యానికో ఓటు హక్కును అమ్ముకోవడం వల్ల ప్రశ్నించే హక్కును కోల్పోతున్నారని పేర్కొ న్నారు. జైభారత్ ఎస్‌సి పోరాట వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు పందికాళ్ల జయరాం మాట్లాడుతూ నిజాయితీగా ఉన్నపుడే హక్కులు సాధిం చుకోగలమని తెలిపారు. ఎన్నికల్లో ప్రలోభాల పర్వమే కీలకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా చీఫ్ కో- ఆర్డినేటర్ ఎన్ యల్లయ్య మాట్లాడుతూ పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలను డబ్బు, కులాలే శాసిస్తున్నాయని తెలిపారు.

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం

- కడప 'ఉక్కు' వైఎస్ఆర్ కల
- శంకుస్థాపనలు తప్ప ప్రాజెక్టు ముందుకు కదల్లేదు
- ఆదిమూలం శ్రీనివాస్‌యాదవ్‌ను దారుణంగా హత్య చేశారు
- నిందితులు ఎంపీ, ఎమ్మెల్యే ముఖ్య అనుచరులే
- హంతకులు చట్టసభల్లో వెళ్లకూడదనే నేను నిలబడ్డాను
- నమ్మకంగా సేవ చేస్తా
- మూడో రోజు బస్సు యాత్రలో వై.ఎస్. షర్మిల



బస్సుయాత్రలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

ప్రజాశక్తి- సి.కె. దిన్నె/ పెండ్లిమర్రి / వి.ఎన్.పల్లి / కమలాపురం /వల్లూరు/చెన్నూరు

కడప ఉక్కు పరిశ్రమ తన తండ్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి కల అని, ప్రాజెక్టు పూర్తయింటే 25 వేల మందికి ఉద్యోగాలు వచ్చేవని సిఎం జగన మోహన్‌రెడ్డి శంకుస్థాపనలకే పరిమితం చేశారని పిసిసి అధ్యక్షులు వై.ఎస్. షర్మిల అన్నారు. ఆదివారం వైఎస్ఆర్ జిల్లా కమలాపురం నియోజక వర్గంలో మూడో రోజు బస్సుయాత్ర సాగింది. నియోజకవర్గంలోని కమలా పురం, పెండ్లి మర్రి, విఎన్.పల్లె, సికెదిన్నె, వల్లూరు, చెన్నూరు మండలాల్లో పర్యటించారు. ముందుగా ఆమె పెండ్లిమర్రిమండలం యాదవపురం గ్రామంలో వారం రోజుల కిందట హత్యకు గురైన ఆదిమూలం శ్రీనివాస్‌యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. శ్రీనివాస్‌యాదవ్‌ను అత్యంత దారుణంగా హత్య చేసి కాల్చేశారని పేర్కొన్నారు. నిందితులు ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి ముఖ్య అనుచరులేనన్నారు. కేసులో ఓ ఎస్‌ఐని సస్పెండ్ చేసి సరి పెట్టుకున్నారని వాపోయారు. హత్యచేసిన వారిని అధికార పార్టీ నాయకులు కాపాడుతున్నారని చెప్పారు. తహశీల్దార్, పోలీసులు కుమ్మక్కయ్యారని విమర్శి ంచారు. భూమి కోసమే అవినాష్‌రెడ్డి అనుచరులు హత్యచేశారని పేర్కొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలను ఓట్లు వేసి గెలిపించింది హత్యలు చేయడానికేనా, . ఇక్కడే ఇంత అన్యాయం జరుగుతుంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రం అక్రమాలు, దౌర్జన్యాలు, హత్యలు, దోపిడీ లమయంగా మారిందన్నారు. ఇసుక, మైనింగ్ మాఫియా రాజ్యమే ఏలుతోందని విమర్శించారు. ఎక్కడా అభి వృద్ధి జరగలేదన్నారు. . వైఎస్ఆర్ హయంలోని పెండింగ్ ప్రాజెక్టులకు దిక్కులేదని వాపోయారు. 'తెలంగాణాకు వెళ్లానని... ఇక్కడేమీ పని' అని మా మేనమామ రవీంద్రనాథరెడ్డి అంటున్నారని పేర్కొ న్నారు. 'అక్కడ ఒక నియంతని గద్దెదించడానికి వెళ్లాను.. దింపాను.. అక్కడ నా పని పూర్తయ్యింది... ఇప్పుడు ఇక్కడ నాకు పని పడింది' అని ఆమె అన్నారు. కడప ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి వారికి మళ్లీ ఓట్లు వేస్తే ఇలాంటి హత్యలే జరుగుతాయని చెప్పారు. వివేకా హత్య జరిగి ఐదేళ్లయినా ఇంతవరకు హంతకులకు శిక్ష పడ లేదని వాపోయారు. హత్యచేసిన వాళ్లు యథే చ్ఛగా బయట తిరుగుతున్నారని, అధికారం అడ్డు పెట్టు కుని దర్జాగా తిరుగు తున్నారని, అన్ని ఆధారులున్నా చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అవినాష రెడ్డే హంతకుడని సిబిఐ చెప్పిందని, అలాంటి వ్యక్తికే జగన్ మళ్లీ టికెట్ ఇచ్చారని పేర్కొన్నారు. ఇది హత్యా రాజకీయాలను ప్రోత్స హించినట్లేనని చెప్పారు. వివేకానందరెడ్డి జగన్‌కు స్వయానా బాబాయి అయినా నిందితుడిని దగ్గరుండి మరీ కాపాడుతున్నారని తెలిపారు. నిందితులు చట్టస భల్లోకి వెళ్లకూడదనే తాను ఎంపీగా పోటీ చేస్తున్నానని ఆమె అన్నారు. ఒక వైపు ధర్మం, మరో వైపు డబ్బు ఉందని, ప్రజలు ఎవరిని గెలిపించాలో ఆలోచన చేయాలన్నారు.

షర్మిలను చూస్తే వైఎస్ఆర్ గుర్తుకొస్తారు : సునీత

తన తండ్రి వివేకానందరెడ్డి కోరిక షర్మిలను ఎంపీగా చూడాలని, ఆమెను చేస్తే వైఎస్ఆర్ గుర్తుకొస్తారని వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత అన్నారు. షర్మిలతో కలసి బస్సుయాత్రలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పక్కా స్కెచ్‌తోనే తన తండ్రిని హత్య చేశారని పేర్కొన్నారు. వివేకా హత్య విషయంలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అర్థం లేని మాటలు మాట్లాడు తున్నారని పేర్కొన్నారు. తన తండ్రిని చంపితే తనకు పర్సనల్ విషయం ఎలా అవుతుందని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మాటలూ విడ్డూరంగా ఉన్నాయన్నారు.






శ్రీనివాస్‌యాదవ్ చిత్రపటానికి నివాళులర్పించి, మృతుడి తండ్రిని ఓదారుస్తున్న వై.ఎస్. షర్మిల

ప్రచారాలు.. బుజ్జగింపులు

- గెలుపు కోసం అభ్యర్థుల పాట్లు
- అసంతృప్తి నాయకులతో మంతనాలు
- కలుపుకొని వెళ్లడానికి రాయభారాలు



సార్వత్రిక ఎన్నికల వేడి పతాకస్థాయికి చేరుకుంది. ప్రధాన పార్టీల అభ్యర్థిత్వాలు ఖరారు కావడంతో అభ్యర్థులు ప్రచారాల్లో నిమగ్నమయ్యారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనుల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. నామినేషన్ దాఖలు గడువు నాటికి మొదటి విడత ప్రచారాల్ని పూర్తి చేసేయాలనే ఆలోచనలతో ముందుకెళ్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల వాతావరణం ప్రధాన పార్టీల అభ్యర్థులకు నువ్వానేనా అనే రీతిలో క్లిష్టంగా మారిన నేపథ్యం అందరికీ తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల్లో ప్రధాన పార్టీల నేతలకు స్వల్ప మెజా ర్టీలతో గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యం అభ్యర్థుల గుండెల్లో అలజడిని రేపుతోంది. ఇటువంటి పరి స్థితుల్లో అసంతృప్తులను చల్లబరుచుకోవడంపై అభ్యర్థులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాల్లో 13 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ మినహా వైసిపి, టిడిపి, పార్టీలు అభ్యర్థులను ప్రకటించడం తెలిసిందే. ప్రతిపక్ష టిడిపిలో టికెట్లు దక్కని నాయకుల నుంచి అస తృప్తుల బెడద ఎక్కువగా కనిపిస్తోంది. ఇందులో ప్రధానంగా కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, రాయచోటి, రాజంపేట, తంబళ్లపల్లిలో అసంతృప్త జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. ఇప్పటికే కమలాపురం, మైదుకూరు, పులివెందుల, ప్రొద్దుటూరు నియోజక వర్గాల పరిధిలోని అసంతృప్తులైన సతీష్‌రెడ్డి మొదలుకుని సాయినాథ్‌శర్మ, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, రాజుపాలెం ఎంపిపి ప్రభాకర్‌రెడ్డి తదితర నేతలు టిడిపిని వీడిపోయారు. మరికొన్ని చోట అసంతృప్తి సెగలు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. వైసిపి అసంతృప్తుల విషయానికి వస్తే మదనపల్లి, రాజంపేట సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ నిరాకరించడం మినహా మిగిలిన 11 నియోజకవర్గాల్లో సిట్టింగులకే టికెట్ ఇవ్వడంతో అసంతృప్తుల బెడద తక్కువగా కనిపిస్తోంది. నామి నేషన్ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు అసంతృప్త నేతలను బుజ్జగించే పనుల్లో నిమగ్నమం కావడం గమనార్హం.

ఉదయం నుంచే ప్రచారాల్లో..

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ అభ్యర్థుల్లో ఆరాటం పెరిగిపోతోంది. రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి రోజూ ఉదయం ఏడు గంటల నుంచే అభ్యర్థులు అనుచరగణంతో కలిసి ప్రచా రంలో వాలిపోతున్నారు. మధ్యాహ్నం 12 గంట లకు తిరుగుముఖం పడుతున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను వ్యక్తిగతంగా కలుసుకుని తమకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. మరో వైపు కాంగ్రెస్, వైసిపి, టిడిపి అధినేతలు బస్సు యా త్రల ద్వారా వరుసగా సభలు, సమావేశాలతో హీట్ పెంచుతున్నారు. కడప జిల్లాలో వైఎస్ కుటుంబంలో అనిశ్చితి నెలకొంది. పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల కాంగ్రెస్ తరుపున కడప పార్లమెంట్‌కు పోటీ చేస్తుండడం, పులివెందుల అసెంబ్లీ బరిలో ఆ కుటుంబానికి చెందిన సభ్యులు పోటీ చేసే అవకాశం ఉండడంతో ప్రచారాల జోరు ఉధృతంగా సాగుతోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో కడప వైసిపి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రచారాల జోరు పెంచేశారు. రోజూ జిల్లావ్యాప్తంగా కలియ దిరుగుతూ ప్రచారం సాగి స్తుండడం గమనార్హం.

ఆత్మీయ సమావేశాలు...బుజ్జగింపులు

టికెట్ దక్కని అసంతృప్త నేతలు ఆత్మీయ సమావేశాల నిర్వహణతో అలజడి పెంచుతున్నారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో ప్రతిపక్ష టిడిపి నుంచి అసంతృప్తి జ్వాలలు పెద్దఎత్తున ఎగిసిపడుతున్నాయి. నెల రోజుల కిందట రాయచోటి టిడిపి ఇన్‌ఛార్జి రమేష్‌రెడ్డి మొదలుకుని తాజాగా రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి బత్యాల వరకు పలువురు అసంతృప్తులు కార్యకర్తల సమావేశాలు, భారీ ర్యాలీలను నిర్వహిస్తూ అసంతృప్తి తీవ్రతను ఎగదోస్తున్నారు. కడపలో అసంతృప్త నేతలు లక్ష్మీరెడ్డి, అమీర్‌బాబు వంటి నాయకులు అసమ్మతి రాగం ఆలపిస్తూనే ఉన్నారు. తాజాగా శనివారం రాత్రి రాయచోటి టిడిపి ఇన్‌ఛార్జి రమేష్‌రెడ్డిని రాజంపేట వైసిపి ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలోకి ఆహ్వానించినట్లు వార్తలు వస్తుండడం గమనార్హం. ఇప్పటికే పలువురు టిడిపి ద్వితీయశ్రేణి నాయకులు వైసిపి కండువా కప్పుకున్నారు. మరి కొంతమంది అసంతృ ప్తులు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. కడప, రాయచోటి నియోజక వర్గాల్లోని అసంతృప్తుల సెగ ఎగిసిపడుతోంది. ప్రొద్దుటూరు లాంటి చోట్ల కొనిరెడ్డి లాంటి అసంతృప్త నాయకులను టిడిపి అభ్యర్థి తన వైపు తిప్పుకోగలిగారు. ఇదిలాఉండగా జిల్లా వ్యాప్తంగా టిక్కెట్లు దక్కించుకున్న అభ్యర్థులు పగలు ప్రచారాలు.. రాత్రిపూట బుజ్జగిం పులు, రాయభారాలు, మర్యాద పూర్వక కలయికల పేర్లతో అసంతృ ప్తులను కలుపుకుని పోవడానికి పావులు కదుపుతుండడం గమనార్హం.

ఆర్ఆర్‌తో ఎంపీ, ఎమ్మెల్యే మంతనాలు

- 9న వైసిపిలోకి రమేష్‌రెడ్డి?

ప్రజాశక్తి - రాయచోటి

1952లో రాయచోటి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి రాజకీయాల్లో పెను సంచలన మార్పులకు నాంది పలికింది. 2009 నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఉమ్మడి కడప జిల్లాలో లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గం కనుమరుగైంది. దీంతో గడికోట, రెడ్డెప్పగారి కుటుంబాలు రాయచోటికి వలస వచ్చాయి. 2009 ఎన్నికల తర్వాత రాయచోటి టిడిపికి పెద్ద దిక్కుగా ఉన్న సుగవాసి పాలకొండ రాయుడు నెమ్మదిగా రాజకీయాలకు దూరమవుతూ వచ్చారు. ఆయన అనంతరం సుగవాసి బాలసుబ్రమణ్యం రాజకీయ తెరంగేట్రం చేశారు. 2014లో లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే రెడ్డెప్పగారి రమేష్ కుమార్‌రెడ్డి టిడిపి రాయచోటి నియోజకవర్గ బాధ్యతలు తీసుకున్నారు. 2014, 2019 ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. పదేళ్లుగా లక్కిరెడ్డిపల్లి, రాయచోటి టిడిపి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సారి రాయచోటి టిడిపి టికెట్ మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డికి ఇవ్వడం, ఆర్ఆర్‌కు టికెట్ కేటాయించక పోవడంతో తీవ్ర నిరాశ కు గురయ్యారు. ప్రతి మండలంలో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని కొద్ది రోజులుగా సైలెంట్‌గా ఉంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో రమేష్ రెడ్డి పార్టీ మారుతారన్న వార్తలు హల్చల్ చేశాయి. వైఎస్ వర్ధంతి నాడు వైసిపి తీర్థం పుచ్చుకుంటారన్న వార్తలు వెలువడ్డాయి. కానీ రమేష్ రెడ్డి వైసిపిలోకి వెళ్లలేదు. నిశ్శబ్దంగా ఉన్న రమేష్ రెడ్డిని లక్కిరెడ్డి పల్లెలోని ఆయన నివాసంలో శనివారం రాత్రి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మంతనాలు జరిపారు. వైసిపిలోకి రావాలంటూ ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈనెల 9,10లలో రమేష్ కుమార్ రెడ్డి వైసిపిలో చేరుతున్నట్లు సమాచారం.



రమేష్‌కుమార్‌రెడ్డితో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు సర్వం సన్నద్ధం కావాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసి, పక్కా ప్రణాళిక, టీం వర్క్‌తో ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ రిటర్నింగ్ అధికారులు, జిల్లా , మండల స్థాయి నోడల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జిల్లా, మండల స్థాయి నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ అంశంలో తీసుకున్న చర్యలపై నియోజకవర్గం వారీగా కూలంకషంగా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఇందులో భాగంగా ఆయా నియోజకవర్గాలలో నోడల్ అధికారులు నియామకం, మాన్ పవర్ మేనేజ్మెంట్ లో పిఓ, ఏపిఓ, ఓపిఓల నియామకం, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, సి విజిల్ పరిష్కారం, మెటీరియల్, ఈవీఎంల మేనేజ్మెంట్, రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్ మరియు కౌంటింగ్ ఏర్పాట్లు, ఐటి అప్లికేషన్స్ నిర్వహణ, తదితరాంశాలలో సుదీర్ఘంగా చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోపాలను పునరావృతం కాకుండా చూడాలన్నారు. మ్యాన్ పవర్‌లో భాగంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, నోడల్ అధికారులు సెక్టరుల అధికారులు వివిటి ఎస్ స్ టి అధర్ సెక్రటేరియల్ అధికారులకు ఐడి కార్డులు జారీ చేయాలన్నారు. మెటీరియల్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్ కౌంటింగ్ ఏర్పాట్లను పక్కా ప్రణాళికను రూపొందించుకొని పూర్తి చేసుకోవాలన్నారు. ఇవిఎం మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఫస్ట్ రాండమైజేషన్, కమిషనింగ్ తర్వాత ఏవైనా డిఫెక్ట్ ఉంటే వాటిని వెంటనే మార్చాలన్నారు. ఎన్నికలలో పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా నగదు, బంగారు, వెండి, మద్యం, గంజాయి, వస్తువుల రవాణా, లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లాలో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఓటరుహక్కు వినియోగం, కొత్త ఓటర్ల నమోదుకు ఓటరు చైతన్య కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజు ముందు జాగ్రత్తగా ఇవిఎంలు, వివి ప్యాట్ లను అవసరమైన మేరకు రిజర్వులు ఉంచుకోవాలని సూచించారు. తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా శాంతియుత స్వేచ్ఛ వాతావరణంలో ఎన్నికలు జరిగేలా బాధ్యతాయుతంగా పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ రావు, ఆర్‌డిఓలు, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జిల్లా, మండల స్థాయి నోడల్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విద్యాసంస్థల అత్యుత్సాహం

- విద్యా సంవత్సరం ముగియక ముందే ముందస్తు అడ్మిషన్లు
- ప్రభుత్వ పాఠశాలలపై తీవ్ర ప్రభావం
- స్పందించని విద్యాశాఖ అధికారులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలల తీరు రోజురోజుకు పెచ్చుమీరుతోంది. వారి దుందుడుకు చేష్టలతో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు గణనీయంగా పడిపోతున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమవడానికి ముందే కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలు అప్పుడే అడ్మిషన్ల వేట ప్రారంభించాయి. ప్రతి ఉపాధ్యాయుడికీ లక్ష్యా నిర్దేశం చేసి విద్యార్థుల కోసం పల్లెలు, పట్టణాలలో జల్లెడ పడుతున్నారు. ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులు అడ్మిషన్ల కోసం ఇంటింటికీ తిరుగుతూ ముందుగా అడ్మిషన్ చేసుకుంటే భారీ రాయితీ ఉంటుందని ప్రలోభ పెడుతూ ప్రజలను అయోమయంలోకి నెట్టివేస్తున్నారు. ముందుగా అడ్మిషన్ చేసుకుంటే 30 నుంచి 40 శాతం ఫీజు రాయితీ ఉంటుందంటూ తల్లిదండ్రులకు వల వేస్తున్నారు. ముందస్తు అడ్మిషన్లకు తెరలేపడంతో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లకు భారీగా గండి పడే అవకాశాలున్నా విద్యా శాఖ అధికారులు మొద్దు నిద్ర నటిస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం చర్చనీయాంశమైంది.

ప్రయివేట్ పాఠశాలల ఆగడాలను అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ



అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని, ఆ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి డిమాండ్ చేశారు. ఇప్పటికే తమకున్న సమాచారం ప్రకారం కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల్లో 80 శాతం అడ్మిషన్లు పూర్తి అయ్యాయని, ఈ పరిస్థితి చూస్తే ప్రయివేట్ పాఠశాలల దూకుడు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు అరకొర జీతాలు ఇస్తూ వారిచేత అత్యధిక గంటలు పని చేయించుకుంటూ వేధిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులకు లక్ష్యా నిర్దేశం చేసి అడ్మిషన్ల కోసం ఇళ్ల చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. ముందస్తు అడ్మిషన్లు, ప్రచార ఆర్భాటాలు నిర్వహించకూడదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ప్రయివేట్ విద్యాసంస్థలు భేషరతుగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నా విద్యాశాఖ అధికారులు విద్యా సంస్థలు ఇచ్చే ముడుపులకు కక్కుర్తి పడి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రయివేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఆగడాలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమని హెచ్చరించారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-పీలేరు


ఆరోగ్య సమస్యలు లేని జీవితానికి ఆరోగ్య పరిరక్షణ చాలా అవసరమని, అందుకు అవగాహన ప్రధానమని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శివయ్య అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సం సందర్భంగా ఆదివారం పట్టణంలో వైద్యులు, వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ "నా ఆరోగ్యం - నా హక్కు" ప్రత్యేక నినాదం సిద్ధించాలంటే ప్రతి ఒక్కరూ మంచి జీవనశైలిని అలవర్చుకోవాలని, అలాగే మనిషికి చాలినంత నిద్ర, నీరు, వ్యాయామంతో పాటు ఒత్తిడి లేని జీవనం, మితాహారం, మెరుగైన మానవ సంబంధాలు తగు సమయానికి ఆరోగ్య పరీక్షలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ కొండయ్య, తలుపుల, రేగళ్ళు పి.హెచ్.సిల క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు, ఎఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

15 వేల కంటి ఆపరేషన్లు అభినందనీయం

తిరుపతి ఎస్.వి మెడికల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ బలరామరాజు

ప్రజాశక్తి - రాయచోటి

ప్రస్తుత పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామపంచాయతీలో పేదల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన లయన్స్ కంటి ఆసుపత్రి ద్వారా 15 వేల ఆపరేషన్లను దిగ్విజయంగా పూర్తి చేయడం అభినందనీయమని తిరుపతి ఎస్.వి.మెడికల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్, ప్రముఖ వైద్యులు బలరామరాజు అన్నారు. ఆదివారం లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ వైవి.ఆర్ స్వరూప గుప్త ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు బలరామరాజుతో పాటు భయా రెడ్డి, సంగమ్మ, మహేశ్వర్ రాజు,శ్రీనివాస్ కుమార్ రాజు, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాషా, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ శివరామిరెడ్డి, కంటి ఆసుపత్రి కోశాధికారి శివప్రసాద్ రెడ్డి, ప్రముఖ దాత లయన్ మిఠాయిగిరి ఖాసీం సాహెబ్ హాజరయ్యారు .ఈ సందర్భంగా 15 వేల ఆపరేషన్లు పూర్తి చేసేందుకు సహకరించిన స్థలదాతలు, దాతలు, లయన్స్ సభ్యులు, కంటి వైద్యులు, ఆసుపత్రి సిబ్బందిని, ఆసుపత్రి చైర్మన్ లయన్ వైవిఆర్ స్వరూప గుప్తా దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బలరామరాజు, డాక్టర్ బయారెడ్డి మాట్లాడుతూ రాయచోటి లాంటి వెనుకబడిన ప్రాంతంలో రాచవీడు లయన్స్ క్లబ్ ద్వారా లయన్స్ కంటి ఆస్పత్రిని ఏర్పాటు చేసి ఎంతోమంది గ్రామీణ పట్టణ ప్రాంత పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్‌లను చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఉచితంగా ఆపరేషన్ చేయడమే కాకుండా వచ్చిన రోగులతో పాటు వారి వెంట ఉండే రోగుల సౌకర్యార్థం భోజన వసతి కల్పించి మందులు, అద్దాలు ఇవ్వడం గొప్ప కార్యక్రమం అన్నారు. భవిష్యత్తులో కంటి ఆసుపత్రి అభివృద్ధితో పాటు ఆపరేషన్ల విజయవంతానికి అవసరమైన తమ వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం కంటి వైద్యులు సురేష్ బాబు, భార్గవి 9 మంది కంటి రో గులకు ఆప రేషన్లు నిర్వ హిం చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ స భ్యులతో పాటు దాతలు బంధు వులు, స్నేహి తులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొ న్నారు.




విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాతలు

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని దీపిక, మహేష్ దంపతులు అన్నారు. మండలంలోని రాచవేటివారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల నందు శనివారం మదనపల్లి టెక్సమో మోటార్స్, శ్రీ శ్రీనివాస అగ్రికల్చర్ ఏజెన్సీ అధినేతలు దీపిక, మహేష్ దంపతులు తమ కుమార్తె కుష్మిత జయదేవిల జన్మదినం సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు ఎం.ఆర్ పద్మావతి, కే.నారాయణ ల సమక్షంలో 138 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఇతర విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, మొదలగు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జి.వి.ప్రసాద్, హెచ్ఎం.జయరామిరెడ్డి, ఉపాధ్యాయులు వేణుగోపాల్‌రెడ్డి, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులను బలితీసుకుంటున్న జగన్ కుట్రలు

ప్రజాశక్తి-పీలేరు

రాజకీయ లబ్ది కోసం జగన్ చేస్తున్న కుట్రలకు అమాయక వృద్ధులు బలవుతున్నారని టిడిపి పీలేరు నియోజకవర్గ మీడియా కో-ఆర్డినేటర్ పోలిశెట్టి సురేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన పీలేరులో మీడియాతో మాట్లాడుతూ పింఛన్లపై జగన్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. సామాజిక పింఛన్ దారులకు టిడిపి ఈ నెల ఏప్రిల్ నుంచే రూ.4000 పింఛన్ ఇవ్వాలని ప్రకటించిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న రూ.3000 పింఛన్‌కు మరో వెయ్యి రూపాయలు పెంచిన ఏప్రిల్ నుంచి జూన్ వరకు లెక్క గట్టి మిగిలిన మొత్తాన్ని జూలై నెల పింఛన్ జమచేసి మొత్తం రూ.7000లు ప్రతి పెన్షనర్‌దారునికి ఇంటికే సచివాలయ సిబ్బంది, సంఘమిత్రల ద్వారా చేరుస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేసి తీరుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు.


సుండుపల్లి : ప్రసాద్‌బాబును సన్మానిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : ప్రసాద్‌బాబు

ప్రజాశక్తి-సుండుపల్లి

టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామంలో రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రసాద్‌బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నీలా వాళ్లపల్లె, కొనంకివాళ్లపల్లె, గంగన్నపల్లె, బాలాజీ కాలనీ, రెడ్డివారిపల్లె, కొర్లు వాళ్లపల్లె, తోగటపల్లెల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మండలంలోని వైసిపి పర్తీయులు నీలావాళ్లపల్లెకు చెందిన జొన్నల అరుణ్, కుంచా రమణయ్య కొరివివాళ్లపల్లెకు చెందిన కలిశెట్టి మనోహర్, రెడ్డిమల్లు వాండ్లపల్లెకు చెందిన కులాయప్పలు ప్రసాద్‌బాబు సమక్షంలో టిడిపిలో చేరారు. ఆయన తరం ప్రసాద్‌బాబు మాట్లాడుతూ వైసిపి పాలనలో కేవలం భూదందాలు, ఇసుక మాఫియా తప్ప అభివృద్ధి లేదని అన్నారు. మహిళలకు రక్షణ కావాలంటే, యువతకు ఉద్యోగాలు రావాలంటే, రైతులకు రక్షణ కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా బాలసుబ్రమణ్యంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కళ్ళి రెడ్డప్ప, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ శివకుమార్‌నాయుడు, చెప్పలి రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ నాగయ్య, ప్రసాద్‌రాజు, వెంకటేశు నాయుడు, మదితాడు బాషా, ప్రతాప్ రెడ్డి,చంద్రశేఖర్ రాజు పాల్గొన్నారు.

'సుగవాసి'కి సంపూర్ణ మద్దతు :'యల్లటూరు'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్


సుగవాసిని సన్మానిస్తున్న శ్రీనివాసరాజు

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తనకు శిరోధార్యమని రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. యల్లటూరు సొదరుల ఆధ్వర్యంలో ఆదివారం తోట కళ్యాణ మంట పంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, యల్లటూరు అభిమానులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో శ్రీనివాసరాజు మాట్లాడుతూ జనసేన టికెట్ తనకు దక్కకపోవడంతో పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు పొత్తు ధర్మాన్ని పాటించి ఉమ్మడి అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యంకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. రాజం పేటను అన్ని విధాల మోసం చేసి అభివృద్ధిని అడ్డుకున్న వైసిపి ప్రభుత్వాన్ని సాధనంపే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. తనకు ఇప్పటివరకు సహాయ సహకారాలు అందించిన జనసేన నాయకులు, కార్యకర్తలు, అబి.మానులకు మున్ముందు కూడా నిరంతరం అందుబాటులో ఉంటూ తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. భవిష్యత్తులో తనకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని అధిష్టానం నుండి కూడా మద్దతు లభించిందని, అభిమానులు నిరాశకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. గాడి తప్పిన సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రస్తుతం మనపై ఉందని, ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను తరిమికొట్టి సుగవాసి సుబ్ర హ్మణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో టిడిపి రూరల్ మండలాధ్యక్షులు గన్నే సుబ్రహ్మణ్యం నాయుడు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్ మండెం, మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్రమౌళి, ఎద్దల సాగర్, రాము యాదవ్, బాలాజీ నాయుడు, జనసేన నాయ కులు యల్లటూరు శివరా మరాజు, కోలాటం హరికృష్ణ, అబ్బిగారి గోపాల్ పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMES TRIBUNAL-CUM-V ADDITIONAL DISTRICT JUDGE::RAYACHOTY

M.V.O.P.No.78 of 2023

1. A.Reddy Pyari
2. A.Ayesha Khanam
3. A.Esshak
4. A.Bashir Khan
5. A.Haseena Khanam

All are R/o.D.No.6/189, Near Bus stand, Chinnamandem Village and Mandal, Annayamayya District.

...Claimants

Vs

Sarvani Shaguffa, W/o Sarvani Nazeem Ali, Age 45 years, Owner of the car bearing No.AP-04-AX-6811, R/o. D.No.6/103, Bus Stand Street, Chinnamandem Village and Mandal, Annamayya District.

...Respondents

నోటీసు ప్రకటన

పై నెంబరు దావాలో పిటిషనరులు/వాదులు 1వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన నీ పైన మరియు 2వ రెస్పాండెంట్/ప్రతివాది పైన మోటార్ ఆక్సిడెంట్ క్లైమ్ దావా దాఖలు చేసివున్నారు. సదరు పిటిషనులో/దావాలో 24-04-2024 తేదిన ఉదయం 10.30 గంటలకు ఖుద్దున గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును లేనంతట పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమలుముగా తెల్పుచున్నారు.

పి.విజయ భరత్ రెడ్డి

పిటిషనరులు/ వాదులు తరపున వకీలు

రాక్షస పాలనకు చరమగీతం పాడుదాం:'నల్లారి'

ప్రజాశక్తి-కలకడ


ఎన్నికల ప్రచారంలో నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలనకు చరమగీతం పాడుదామని పీలేరు నియోజకవర్గ టిడిపిఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కోట గుడిబండ పంచాయతీలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటి తనను గెలిపిస్తే సూపర్‌సిక్స్ మ్యానిఫెస్టో ప్రకటించిన సంక్షేమ పథకాలన్నీ గడప గడపకు అందిస్తానని చెప్పారు. టిడిపి అధ్యక్షులు చంద్రబాబు ప్రజల భవిష్యత్తు కోసం పోరాడే నాయకుడని అన్నారు. వైసిపి పాలనలో ప్రజలను నట్టేట ముంచి నిత్యావసర సరుకుల రేట్లు పెంచి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మభ్యపెడుతూ ఎంతో మేలు చేస్తున్నట్లు నటిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నాడని విమర్శించారు. దేశంలో ఉన్న రాష్ట్రాలన్నింటిలో రాజధాని పేరు ఉండని, మన ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రంగా చరిత్రలో మిగిలిందని అన్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడం, దాచు కోవడం తప్ప, జగన్ ప్రజా పరిపాలన, ప్రజా సంక్షేమం పట్టడం లేదని విమర్శించారు. ఏది ఏమైనా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మోసాలు ప్రజలు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దిపట్ల సూర్యప్రకాష్‌నాయుడు, మల్లారపు రవి ప్రకాష్‌నాయుడు, కాంతారావు, మాజీ మండలపార్టీ అధ్యక్షులు దగ్గుపాటి వెంకటేశ్వర్‌రావు, మద్దిపట్ల వెంకటరమణ నాయుడు, మాజీ జెడ్పిటిసి శివప్రసాదనాయుడు, మాజీ ఎంపిటిసిలు చంద్రమోహన్, త్యాగరాజు, ఈశ్వరయ్య, సర్పంచ్‌లు విశ్వనాథనాయుడు, వెంకటరమణ, లక్ష్మీ ప్రసన్న మండలంలోని టిడిపి నాయకులు ప్రసాద్, ఆనంద రెడ్డి, రైస్ మిల్ వెంకటరమణ, పెద్దన్న, పి.వి.నాయుడు, ఈశ్వరయ్య, కోటేశ్వర్, జిలానీబాషా, జాఫర్ హుస్సేన్, ఖాజా హుస్సేన్, జిలాన్ అల్లి, మల్లికార్జున నాయుడు, జనార్ధన్ నాయుడు, పీరయ్య, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **గాలివీడు :** మండలంలోని గోరాన్ చెరువు గ్రామం, ముసలిరెడ్డిగారిపల్లె నుంచి రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టనున్నారు. ఇంటింటికి వెళ్లి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. **తంబళ్లపల్లి :** రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని తంబళ్లపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి కోరారు. మండలంలోని చెట్లవారిపల్లె, గుండ్లపల్లె, వేమారెడ్డిగారిపల్లెల్లో ముమ్మర ప్రచారం చేశారు. తెలుగుదేశం మేనిఫెస్టో సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, నాయకులు నాంది రెడ్డప్ప, తేజ మూర్తి నాయుడు, కృష్ణమూర్తి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


తంబళ్లపల్లి : ఎన్నికల ప్రచారంలో దాసరిపల్లి జయచంద్రారెడ్డి

అందుబాటులో లేని నాయకులతో ఇబ్బందులే: ఎంపీ


సమావేశంలో మాట్లాడుతున్న మిథున్‌రెడ్డి

ప్రజాశక్తి- కలకడ

ప్రజలకు అందుబాటులో లేని నాయకులను గెలిపిస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పవని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కలకడలోని శ్రీనివాస కాంప్లెక్స్‌లో మండలంలోని అన్ని పంచాయతీల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మిథున్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, టిడిపి పీలేరు అసెంబ్లీ అభ్యర్థి కిషోర్ కుమార్‌రెడ్డిలు ప్రజలకు అందుబాటులో ఉండరని తెలిపారు. అందుబాటులో లేని వారిని గెలిపిస్తే ప్రజలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. తాము ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సేవలే మా జీవితాలు అర్పిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మరో మారు రాజంపేట ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తిరిగి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఇందుకోసం మీ సహకారం ఎల్లవేళలా మాకు ఉండాలని సూచించినట్లు తెలిపారు. మరల వైసిపి అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను మరింత పటిష్టం చేసి ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి , ముస్లిం మైనారిటీ కమిషనర్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్, ఎంపిపి శ్రీదేవి రవికుమార్, జెడ్పిటిసి హరిక, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రవికుమార్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ మోహన్ రాజానాయుడు, సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఈశ్వర నాయుడు, ఎంపిటిసిలు పురుషోత్తం నాయుడు, ముబారక్‌బాషా, సర్పం చ్‌లు, వైసిపి నాయకులు షావత్‌అలీఖాన్, కుమార్‌నాయుడు, కుమారురెడ్డి, మధుసూదనరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు మల్లూరు:'గడికోట'

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలోని మల్లూరు గ్రామం అభివృద్ధికి మారుపేరుగా నిలిచిందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో జడ్పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి ఆదివారం శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మల్లూరు గ్రామంలోని గంగిరెడ్డి గారిపల్లె, కొడిదపల్లె, మల్లూరు కస్పా, కొత్తపేట, దండువాండ్లపల్లె, కురవపల్లె, బెల్లం వాండ్లపల్లె, తిమ్మారెడ్డి గారిపల్లె, తాండా, ఎగువగడ్డ దళితవాడ, తొట్టికాడ దళితవాడలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన మేలును వివరిస్తూ ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సిఎం జగన్‌దేనని అన్నారు. మల్లూరు పల్లెలో రోడ్డుపల్లె పల్లెనా సిసి రోడ్లు, మల్లూరు-వండాడి గ్రామాలకు అనుసంధానంగా బ్రిడ్జి నిర్మాణం, గ్రామ సచివాలయం,రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం, సుమారు వందకు పైగా పక్కా గృహాల మంజూరు, ప్రతి పల్లెలో ఇంటింటికి మూడు నాలుగు సంక్షేమ పథకాలు లభించడం వంటి ఎన్నో కార్యక్రమాలు మన ప్రభుత్వంలో జరిగాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సింగల్‌విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి


మహిళను ఓటు అభ్యర్థిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

శ్యామ్‌చంద్ర, మాజీ సర్పంచ్ అమ్మాజీ, వైఎస్ఆర్ సిపి నాయకులు షఫీ, సర్పంచ్ లక్ష్మీరెడ్డి, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మాజీ సర్పంచ్ చక్రపాణి రెడ్డి,అన్వర్‌బాషా, మండల జెసిఎస్ కన్వీనర్ అంజనప్ప, వైసిపి నాయకులు పిల్ల బయారెడ్డి, గురునాథ్, దేవేంద్రరెడ్డి, హుసేన్‌భాషా, జాఫర్, బయారెడ్డి, వెంకట్రామిరెడ్డి, రాజా రెడ్డి, మహేశ్వర రెడ్డి,చంద్రారెడ్డి,ముబారక్, సర్పంచ్‌లు ముసల్‌రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, నజీర్ అహమ్మద్,వెంకట రమణ, పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దుర్యోధన వధ ఘట్టం


దుర్యోధన వధ ఘట్టాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

కలకడ : దుర్యోధన వధ ఘట్టం ప్రేక్షకులను ఆకట్టుకుంది. మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ దేవళంపేటలో వెలిసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గత నెల 21వ తేదీ నుంచి ఈనెల 7వ తేదీ వరకు నిర్వహించిన మహాభారత యుద్ధంలో భాగంగా ఆదివారం దుర్యోధన వధ ఘట్టంతో మహాభారత యజ్ఞం ముగిసినట్లు నిర్వాహకులు రామయ్య, మద్దిపట్ల వెంకటరమణనాయుడులు తెలిపారు. ఈ మహాభారత యజ్ఞంలో హరికథ గాయకురాలు తిరుపతి వాస్తవ్యులు కౌసల్య, భాగవ తారనిచే హరికథా కాలక్షేపం నిర్వహించినట్లు తెలిపారు. శ్రీవెంకటేశ్వర నాట్య కళామండలి మల్లికార్జున, శివ ఆధ్వర్యంలో రాత్రి నాటకంలో నిర్వహించడం జరిగిం దన్నారు. విద్యుత్ దీప అలంకరణ పీలేరుకు చెందిన మునిరాజా సౌండ్ సర్వీసెస్ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పగలు దుర్యోధన వద్ద అగ్నిగుండం అనంతరం రాత్రి చిన్నమ్మకథ నిర్వహణతో మహా భారత యజ్ఞం ముగింపు అవుతుందని వారు తెలిపారు.

మంచి అలవాట్లతోనే ఆరోగ్య రక్షణ

జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

మంచి అలవాట్లతో తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 2024 వ సంవత్సరంలో ఇచ్చిన నినాదం 'నా ఆరోగ్యం నా హక్కు' అని ప్రతి విద్యార్థి వెలుగెత్తి చాటాలంటే మంచి అలవాట్లను ఆచరించాలని తెలిపారు. పండ్లు, ఆకుకూరలు, మంచి పోషక పదార్థాలతో కూడిన ఆహారం మీ రోజువారి ఆహారంలో ఒక భాగం కావాలన్నారు. కూల్ డ్రింక్స్, జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. తగినంత నీరు తాగుతూ నిర్జలీకరణం నుంచి తప్పించుకోవాలన్నారు. బీడీ, సిగరెట్ గుట్కా, ఖైని వంటి పొగాకు ఉత్పత్తులకు, మద్యపానానికి అలవాటు పడకుండా జాగ్రత్తపడాలన్నారు. ఈ అలవాట్లు ఉన్న వ్యక్తులతో స్నేహాన్ని వదులుకోవాలన్నారు. క్రమం తప్పక శారీరక వ్యాయామం చేయాలన్నారు. టీవీ, మొబైల్ టైం చాలా తగ్గించాలన్నారు. తగినంత నిద్ర, మంచి పుస్తకాలు చదవడం వల్ల మానసిక ఆరోగ్యం పొందవచ్చునని విద్యార్థులకు సూచిం చారు. క్రమం తప్పక వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలన్నారు. తగిన సమయంలో టీకాలు తీసు కోవడం మరవద్దని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయాల్లో ఆటల జోలికి వెళ్ళవద్దని సూచిం చారు. కుటుంబ పనులలో అమ్మకు, నాన్న కు చేదోడువాదోడుగా నిలవాలని, బంధువుల పట్ల ప్రేమపూర్వకంగా మెల గాలని, చిన్నపాటి సామా జిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం అలవా టు చేసుకోవాలని అన్నారు. అది పాఠశాల పని దినమైన, సెలవైనా నీగ మ్యాన్ని చేరుకోవడం కోసం కమం తప్పక చదవడం అలవాటు చేసుకో వాలన్నారు.

ఇండియా వేదికను గెలిపించండి

-ఎఐసిసి కేంద్ర అబ్జర్వర్ శంకర్

ప్రజాశక్తి-రాయచోటి

రాబోయే ఎన్నికల్లో ఇండియా వేదికను గెలిపించి, దేశాన్ని రక్షించాలని అబ్జర్వర్ శంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాయచోటి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాయచోటి కాంగ్రెస్ పార్టీశాసనసభ అభ్యర్థి అల్లాబకాష్ అధ్యక్షతన జిల్లా వ్యాప్తంగా ఉండేటువంటి అన్ని నియోజకవర్గాల కార్యకర్తలతో ఎమ్మెల్యే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐసిసి అబ్జర్వర్ శంకర్ మాట్లాడుతూ ఇండియా కూటమిని గెలిపించి దేశాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. రాజంపేట ఎంపీ పార్లమెంట్ అభ్యర్థిత్వంపై కార్యకర్తల సలహాలు సూచనలు తీసుకున్నారు.పార్టీ కేటాయించినటువంటి అభ్యర్థులను ప్రతి ఒక్కరూ సహకరించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అలాంటి కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ గుర్తించి గౌరవమైన స్థానం ఇస్తానని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం తమ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం నల్ల చట్టాలను తీసుకొచ్చి భారత రాజ్యాంగాన్ని సైతం పక్కదోవ పట్టించ డానికి అనేక రకాల కుటిల ప్రయత్నాలు జరు గుతు న్నాయని తెలిపారు. దేశ సంపద అంతా కూడా అం బానీ ఆదానీలకు తాకట్టు పెట్టారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ సామాజిక వర్గాలకు పెద్దపీటవేస్తామని ముఖ్యంగా మహిళలకు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా కాంగ్రెస్ పార్టీ దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల భాస్కర్, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాజంపేట శాసనసభ అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్, కోడూరు పీలేరు శాసనసభ అభ్యర్థులు రాయచోటి కాంగ్రెస్ నాయకులు చెన్న కృష్ణ, హఫీజుల్లా, పాల్గొన్నారు.



శంకర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఇండియా కూటమి నాయకులు


పార్టీలో చేరిన యువతతో నిస్సార్ అహ్మద్,వైసిపి నాయకులు

వైసిపిలో చేరిన యువత

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలోని వైసిపి యువ నాయకులు బి.హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో మండలం నుంచి 200 మంది యువకులు మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ సమక్షంలో వైసిపిలో చేరారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో హేమంత్ కుమార్ నిషార్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటచలపతి, సీనియర్ నాయకులు లియాకత్‌ఆలీలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని కొండయ్యగారిపల్లె, నిమ్మనపల్లె, సామకోటవారిపల్లె, వెంగంవారిపల్లె పంచాయతీల నుంచి 200 మంది యువకులు పార్టీలో చేరారు. వారికి నిషార్ అహ్మద్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు, పేదలకు వారు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయానికి తామందరం కృషి చేస్తామని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో యువత క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉందని, యువత పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. మదనపల్లి నియోజకవర్గంలో మూడవసారి కూడా వైసిపి జెండాను ఎగురవేస్తామని తెలిపారు. వైసిపి పార్టీలో చేరిన వారిలో చరణ్, శబరీష్, అబ్బులు సింగ్, అభిరామ్, దీపక్, రమణ, చందు, సంతోష్, భార్గవ, ఫిరోజ్ ఖాన్ ఉన్నారు.

వడదెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-డాక్టర్ శంకర్ సూచన

ప్రజాశక్తి-బి.కొత్తకోట


మాట్లాడుతున్న డాక్టర్ శంకర్

అధిక ఉష్ణోగ్రతలు, వడదెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిటిఎం మండలం, కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు రోజు రోజుకు అమాంతం పెరిగిపోతున్నాయని, ఎండల బారి నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలని అన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకునే తరుణమని తల్లులకు సూచించారు. ఉక్కపోతతో పసికం దులు పిల్లలు పడే ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తల్లులు జాగ్రత వహించాలని, శిశువుల లేత శరీరం అధిక పగటి ఉష్ణోగ్రతలకు తేలికగా గురవుతారని, ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టాలని తెలిపారు. ఇతర ఏ ద్రవాహారాలు పట్టరాదని, తల్లిపాల ద్వారానే దాహార్తి, వేసవి వేడిమిని తట్టుకునే శక్తి శిశువుకు లభిస్తుందని చెప్పారు. శిశువు 6 నుంచి 7 సార్లు, స్వచ్ఛగా నీళ్లలాగా మూత్ర విసర్జన చేస్తుంటే వారి దాహార్తి తీరుతుందని తల్లిపాలు సరిపోతున్నట్లు తల్లి గ్రహించాలని, వదులైన కాటన్ దుస్తులు వేస్తూ గాలి వెలుతురు గల విశాలగదిలో పిల్లలను ఉంచాలన్నారు. వృద్ధులు,చిన్నారులు అత్యవసరమైతే తప్ప బయటకి రాకూడ దన్నారు. పిటియం,బికొత్తకోట మండలాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

కుక్కల దాడిలో 40 గొర్రె పిల్లలు మృతి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కుక్కల దాడిలో 40 గొర్రెపిల్లలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సున్నపురాల పల్లెలో ఆదివారం చోటుచేసుకుంది. మేకల యజమాని తలారి సుబ్బరాయుడు వివరాల మేరకు.. తమ సొంత గ్రామం జమ్మలమడుగు మండలం దేవగుడి అన్నారు. గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. సున్నపురాళ్లపల్లె గ్రామంలో ప్రస్తుతం గొర్రెలదొడ్డిని ఏర్పాటు చేసి అక్కడ గొర్రెలను మేపుకుంటూ ఉన్నామన్నారు. ఆదివారం ఉదయం పిల్లలను దొడ్డిలోనే ఉంచి గొర్రెలను కొండకు మేత కోసం తీసుకు వెళ్లామన్నారు. మొత్తం 70 పిల్లలు ఉండగా అందులో 40పైన పిల్లలు కుక్కల దాడిలో చనిపోయాయని విలపించారు. వెంటనే సమాచారం పోలీసులకు, పంచాయితీ సెక్రెటరీకి తెలియజేశామన్నారు. తమ కుటుంబానికి ఇవే ఆధార మని, ప్రభుత్వం తమ కష్టాన్ని గుర్తించి ఆదుకోవాలని బాధితులు కోరారు.

క్రైం కార్నర్

ఆటో ఢీ : వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-కలకడ

ఆటో ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం వేకువజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ కె.మాదిగపల్లికు చెందిన కలకడ పాపయ్య కుమారుడు కలకడ లక్ష్మయ్య(74) శనివారం రాత్రి స్థానిక బాలయ్య గారిపల్లి పంచాయతీ దేవలంపేట శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ప్రాంగణంలో జరుగుతున్న మహాభారత యజ్ఞానికి వెళ్లినట్టు తెలిపారు.మహాభారత యజ్ఞం చూసుకొని తిరిగి వస్తున్న సమయంలో మండల కేంద్రమైన కలకడ పోలీస్ కాంప్లెక్స్ ఎదురుగా చిత్తూరు- కర్నూలు జాతీయ రహదారిపై నడిచి వెళుతున్న లక్ష్మయ్యను, చిత్తూరు జిల్లా రొంపిచర్ల మండలం రొంపిచర్ల చెందిన రమేష్ ఆటోను అజాగ్రత్తగా, అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ రోడ్డుపై నడిచి వెళుతున్న లక్ష్మయ్యను ఢీకొన్నట్లు తెలిపారు.ఈ ప్రమాదంలో లక్ష్మయ్యకు బలమైన రక్త గాయాలు కావడంతో ముక్కు నుండి రక్తం కారి ప్రమాద స్థలములోనే మృతి చెందినట్లు తెలిపారు.ప్రమాద విషయం తెలుసుకున్న తన కుమారుడు కలకడ రమేష, కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని లక్ష్మయ్య మృతి చెందిన గుర్తించి బోరున విలపించినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు కలకడ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.

12 లీటర్లు నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి


సారానిందితుడి అరెస్టును చూపుతున్న పోలీసులు

నాటుసారా విక్రయస్థావరంపై ఆదివారం నిమ్మనపల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సి.లోకేష్‌రెడ్డి తెలిపారు. కొండ య్యగారి పల్లె పంచాయతీకు చెందిన పల్లపు రవి కొండ య్యగారి పల్లెకు సమీపంలో నాటుసారా విక్రయిస్తుండగా పోలీసులకు సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి దాడులు చేసి అతని వద్ద నుంచి 12 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. నాటు సారా విక్రయిస్తూ పట్టుబడ్డ నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాం డ్‌కు పంపినట్లు తెలిపారు. మండలంలో నాటుసార తయారీ, రవాణా, విక్ర యాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు రాజేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

రెండు గ్రూపుల మధ్య ఘర్షణ : కేసు నమోదు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని బుచ్చిరెడ్డిగారిపల్లి ఎంపిపి, నరేష్ మధ్య ఘర్షణ జరిగింది.ఈ ఘర్షణపై బి.కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసుల కథనం మేరకు..ఆదివారం ఉదయం పోలీస్ స్టేషనులో కేసులు పెడతామని ఒకరినొకరు వాదోపా వాదన చేసుకుని ఘర్షణ పడ్డారని అన్నారు. ఘర్షణలో ఇరు గ్రూపులకు రక్తగా యాలయ్యాయని చెప్పారు. ఈ ఘటనలో ఇరు గ్రూపులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎన్.సూర్య నారాయణ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జీవించాలన్నారు. అన వసర మైన గొడవలకు పోయి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సిఐ పేర్కొన్నారు.